క్లుప్తంగా

క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు


బుర్రా మధుసూదన్


తూమాటి మాధవరావు


దద్దాల నారాయణ


మానుగుంట మహీధర్‌రెడ్డి

కందుకూరు/కనిగిరిరూరల్: ఏసుక్రీస్తు జన్మదినాన్ని పుర స్కరించుకుని నేడు క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా వైభ వంగా జరుపుకోవాలని వైఎ స్సార్ సీపీ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్‌యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, వైఎస్సార్ సీపీ కని గిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలలో క్రైస్తవులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ, దయ, క్షమాగుణా నానికి క్రిస్మస్ పండుగ ప్రతీక అని, మానవాళికి శాంతి సందేశాన్ని బోధించే పండుగను ప్రతిఒ క్కరూ ఘనంగా జరుపుకుని ఆనందంగా ఉం డాలని వారు ఆకాంక్షించారు.

మత్తయ్య కుటుంబాన్ని పరామర్శించిన దద్దాల


మత్తయ్య మృతదేహానికి నివాలుర్పించిన దద్దాల, ఇతర నేతలు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని నల్ల గండ్ల ఎస్సీ కాలనీలో వైఎస్సార్ పార్టీ కార్యకర్త వేశపోగు మత్తయ్య మంగళవారం మృతి చెం దారు. విషయం తెలుసుకున్న పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ మంగళవారం నల్లగండ్ల వెళ్లి వేశపోగు మత్తయ్య మృతదేహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీని వాసులరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, బి.శ్రీను, కాస్తాల బాలాజీ, సర్పంచ్ భర్త, బత్తుల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ


ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న బొడ్డు వెంకటేశ్వరరావు

టంగుటూరు: స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. టంగుటూరు అం బేడ్కర్‌నగర్‌లో బొడ్డు నరసింహం మెమోరి యల్ హాల్‌లో సంస్థ గౌరవ సలహాదారులు, ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు బొడ్డు గ్లోరీ మనపాటి గురవమ్మ, ఇత్తడి ఏసుదాసు, ఇత్తడి ప్రసాదు, రాయపాటి యల మంద, దావులూరి సీతారావమ్మ దివ్యాంగు లకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఆర్‌ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నాగూర్‌వలి

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా షేక్ నాగూర్‌వలి నియమితులయ్యారు. ఇంటర్మీడి యట్ కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఉర్దూ అధ్యాపకునిగా పనిచేస్తూ ఉద్యోగో న్నతిపై కందుకూరు టీఆర్‌ఆర్ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. మంగళ వారం ఆయన కళాశాలలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎఫ్‌ఏసీ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన ఓరుగంటి వెంకటేశ్వరరావు నాగూర్‌వలికి బాధ్యతలు అప్పగించారు. నూతన ప్రిన్సిపాల్‌కు అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

దుకాణాల తొలగింపు


సూరారెడ్డిపాలెం వద్ద దుకాణాలు తొలగిస్తున్న దృశ్యం

టంగుటూరు: మండలంలోని సూరారెడ్డిపాలెం ఆర్‌టీబీ నిర్మాణానికి రైల్వే గేటు నంబరు 194 నుంచి జాతీయ రహదారి ఫ్లైఓవర్ వరకు దుకాణాలను రైల్వే, ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ, పోలీసు అధికారులు మంగళవారం జేసీబీలు, భారీ యంత్రాలతో బలవంతంగా తొలగిం చారు. అయితే దుకాణదారులు 30 ఏళ్ల నుంచి ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, అర్ధంతరంగా తొలగిస్తే ఎక్క డికి పోవాలని, ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నారు. అదే మార్గంలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని సైతం తొలగించాలని మంత్రి స్వామి అధికారులపై ఒత్తిడి చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మాకు అన్యాయం చేయొద్దు



కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న వృద్ధ దివ్యాంగులు



దామచర్ల సత్య పేరుతో బాధితులు ప్రదర్శిస్తున్న ప్లకార్డు

- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద దివ్యాంగ బాధితులు ధర్నా
- వర్షంలో నిరసన తెలిపిన దివ్యాంగ మహిళలు
- కోర్టు ఆర్డర్‌ను కూడా పట్టించుకోని అధికారులు
- అన్ని హక్కులు ఉన్నా మాకు అన్యాయం చేస్తే ఆత్మహత్యే శరణ్యమంటున్న మహిళలు

కందుకూరు రూరల్:

అంగవైకల్యంతో ఉన్న మా నోటి దగ్గర కూడు తియ్యొద్దు దామచర్ల సత్యగారు.. అని ప్లకార్డులు పట్టుకుని కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు వృద్ధ దివ్యాంగ మహిళలు మంగళవారం నిరసనకు దిగారు. వర్షం పడుతున్నా గొడుగులు, పట్టలు కప్పుకుని నిరసన వ్యక్తం చేశారు. ఆ వివరా ల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా మద్దిపూడి మండలం తం గెళ్ల పంచాయతీ నరసరాజుపాలెం గ్రామానికి చెం దిన ఎండ్లూరి రామయ్య–కొండమ్మలకు ఆరుగురు సంతానం. ముగ్గురు మగ పిల్లలు, ముగ్గురు ఆడ పిల్లలు. వీరిలో ఇద్దరు ఆడ పిల్లలు దివ్యాంగులు. ఒకరు మూగ, చెవుడు కాగా మరో ఆడపిల్లకు కాళ్లు పనిచేయవు. రామయ్యకు తంగెళ్ల రెవెన్యూ పరిధిలో వారసత్వంగా 12.50 ఎకరాల భూమి ఉంది. దీంతో పాటు రామయ్య కందుకూరు మం డలం జి.మేకపాడు రెవెన్యూ గ్రామంలో సర్వే నం బర్ 269లో మరో 7.40 ఎకరాలు కొనుగోలు చేశాడు. వారసత్వంగా వచ్చిన 12.50 ఎకరాలు ఆరుగురు పిల్లలు సమానంగా పంచుకోవాలని, సొంతంగా కొనుగోలు చేసిన 7.40 ఎకరాలను తనను, తన భార్యను, దివ్యాంగ ఆడపిల్ల అయిన ఆదిలక్ష్మి మంచి చెడును ఎవరైతే చూస్తారో వారికి ఇవ్వాలని భార్య కొండమ్మకు చెప్పి ఆమె పేరుపై ఆస్తి రాశాడు. తదనంతరం రామయ్య అనారోగ్యం తో మృతి చెందాడు. అప్పటి వరకు రామయ్య, కొండమ్మ, పూర్తి దివ్యాంగురాలు అయిన ఆదిలక్ష్మి తో కలిసి మూగ, చెవుడు కుమార్తె అయిన విజయమ్మ వద్దే ఉంటున్నారు. వాళ్ల మంచిచెడు అంతా విజయమ్మ వారి పిల్లలు చూసుకుంటు న్నారు. 2011లో రామయ్య మృతి చెందాడు. అప్ప టికే రామయ్య వైద్య ఖర్చులు, కర్మకాండల ఖర్చులు అన్ని విజయమ్మ కుమార్తె అయిన సత్యవతి (మనవరాలు) భరించింది. మంచిచెడు అన్ని సత్యవతే చేయడంతో కొండమ్మ పేరుతో ఉన్న 7.40 ఎకరాల భూమిని సత్యవతికి 2018లో రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో పెద్ద కోడలు చంద్రమ్మ, ఆమె కుమారుడు రమేష్, మరో కుమారుడు రమ ణయ్య భార్య రజినిలు అడ్డం తిరిగారు. 12.50 ఎక రాలతో పాటు 7.40 ఎకరాలు కూడా అందరికీ పం చాలని అడ్డుకున్నారు. దీంతో ఎండ్లూరి సత్యవతి 7.40 ఎకరాలపై కోర్టుకు వెళ్లింది. కందుకూరు కోర్టు పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ ఈ ఏడాది జూన్ నెలలో ఇచ్చింది. అప్పటి నుంచి పొలంలోకి వెళ్లా లంటే భయాందోళన చెంది కందుకూరులోని అధి కారులందరి చుట్టూ తిరిగారు. ఎవరూ స్పందిం చకపోవడంతో పోలీసులను ఆశ్రయించడంతో రికా ర్డులు, కోర్టు ఆర్డర్ చూసి అంతా మీపైనే ఉంది కదా ఎవరు అడ్డు వస్తారు.. మీ పని మీరు చేసుకోం డి.. ఎవరైనా అడ్డం వస్తే మాకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

ఆ మేరకు ఈ నెల 8వ తేదీ పొలంలోకి వెళ్లి జేసీబీతో చెట్లను తొలగించే పనులు మొదలు పెట్టారు. మరుసటి రోజు చంద్రమ్మ, రమేష్, రమ ణయ్య, రజిని వెళ్లి పనులను అడ్డుకున్నారు. చం ద్రమ్మ, సత్యవతి మధ్య ఘర్షణ జరిగి సత్యవతిని కొట్టారు. దీంతో కందుకూరు రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి అడ్డం వచ్చిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీ సులకు రాజకీయ ఒత్తిళ్లు వచ్చాయి. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, దామచర్ల సత్య నుంచి అధికారులకు ఒత్తిళ్లు రావడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. పైనుంచి ఒత్తిడి ఉంది.. మేము ఏమీ చేయ లేమని పోలీసులు, రెవెన్యూ అధికారులు తేల్చి చెప్పారు. మూడు రోజుల క్రితం సబ్ కలెక్టర్ తిరు మణి శ్రీపూజకు ఫిర్యాదు ఇచ్చారు. పరిశీలించిన ఆమె.. అన్నీ సత్యవతి పేరుపై ఉంటే మీరు ఎం దుకు పట్టించుకోవడం లేదు, వారికి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అయినా పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందిం చకపోవడంతో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యా లయం ముందు ప్లకార్డులు చేతబూని నిరసనకు దిగారు. సత్యవతి అమ్మమ్మ కొండమ్మ, దివ్యాంగు లైన తల్లి విజయమ్మ, పిన్ని ఆదిలక్ష్మి వర్షంలో సైతం గొడుగులు, గోతాము పట్ట కప్పుకొని నిరసన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి స్వామి, దామచర్ల సత్య అడ్డుకుంటున్నారు...



నాకు రికార్డుల ప్రకారం అన్ని హక్కులు ఉన్నాయి. వారు కావాలని అడ్డం తిరగడంతో కోర్టుకు వెళ్లి పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చాం. అయినా మమ్మల్ని అడ్డు కుంటున్న వారికి రాజకీయంగా మంత్రి స్వామి, దామచర్ల సత్య సపోర్టు చేస్తూ అధికా రులతో పనికానివ్వకుండా చేస్తున్నారు. తల్లిదం డ్రులు పట్టించుకోకుండా, దివ్యాంగుల మంచి చెడు చూడకుండా ఆస్తి కావాలని అడు గుతున్నారు. వీరందరినీ నేను చాకినందుకే నాకు ఆ భూమి ఇచ్చారు. వీళ్లందరి వైద్యం, తిం డి ఖర్చులన్నీ భరించి అప్పులపాలయ్యాము. నాకు అన్యాయం చేస్తే ఆత్మహత్యే శరణ్యం. పక్క గ్రామాలకు చెందిన నాయకులు కొత్తపల్లి ప్రసాద్, కొండపి వీఆర్వోగా పనిచేస్తున్న శ్రీని వాసుల వారికి రాజకీయంగా సపోర్టు చేస్తూ మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

– ఎండ్లూరి సత్యవతి, బాధితురాలు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


పామూరు: అంగన్‌వాడీ కేంద్రంలో సెమీక్రిస్మస్ వేడుకలు


క్రీస్తు జనన సన్నివేశ ఘటన ప్రదర్శిస్తున్న విద్యార్థులు


విద్యుత్ దీపాల అలంకరణలో కనిగిరి దుర్గం బాప్టిస్టు చర్చి


కేక్ కట్ చేస్తున్న ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న

పామూరు: సెమీ క్రిస్మస్ వేడుకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కంబాలదిన్నె, బొం పెద్దుపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో శాంతాక్లాజ్, మేరీమాత వేషధారణలో సందడిచేశారు. క్రిస్మస్ విశేషాలను వివరించి మిఠాయిలు పంచారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో విద్యా ర్థులు ప్రదర్శించిన క్రీస్తుజనన సన్నివేశ ఘటనలు విశేషంగా అలరించాయి.

కనిగిరిరూరల్(హనుమంతునిపాడు): కనిగిరిలో ప్రసిద్ధిగాంచిన కనిగిరి దుర్గం బాప్టిస్టు చర్చి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన బాల ఏసు పశువుల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సింగరాయకొండ(కొండపి): మండలంలోని కలికివాయ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుక లను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కొండపి: మండలంలోని గోగినేనివారిపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకుడు చింతల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చారు. కేక్ కట్ చేసి క్యాండిల్ సర్వీస్‌లో పాల్గొ న్నారు. అనంతరం మహిళలకు స్వీట్లు, పండ్లు, చీరలు అందజేశారు. మారెడ్డి వెంకటాద్రి రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

కొండపి: క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.లక్ష్మీ ప్రసన్న అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వ హించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం సిబ్బం దికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. తహసిల్దార్ పి. మురళి, డిప్యూటీ తహసీల్దార్లు రవి కుమార్, కాశయ్య, ఆర్‌ఐ, సీనియర్ అసిస్టెంట్లు వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవం


ఈశ్వరీదేవి మూల విగ్రహమూర్తి

పామూరు: స్థానిక విరాట్‌నగ ర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మం గళవారం ఈశ్వరీదేవి అమ్మవారి ఆరాధన మహో త్సవం అర్చకులు సుభేష్ వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అర్చకులు ఈశ్వరీదేవి మూల విగ్రహమూర్తికి విశిష్ట పూజలు చేశారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. నొస్సం నాగేంద్రాచారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిధుల అవకతవకలపై త్రిసభ్య కమిటీ

సింగరాయకొండ: సింగరాయకొండ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విచారించాలని గ్రామ స్తులు ఇచ్చిన అర్జీపై స్పందించిన కలెక్టర్ విచారణకు త్రిసభ్య కమిటీ నియమించినట్లు మెప్మా పీడీ తెలి పారు. కమిటీలో ఒంగోలు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, డీపీఓ కార్యాలయం ఏఓ, జిల్లా ఆడిట్ అధికారి కార్యా లయ సహాయ ఆడిటర్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఈనెల 27వ తేదీ శుక్రవారం విచారణ చేయను న్నట్లు తెలిపారు. దీనిపై గ్రామ సర్పంచ్ తాటిపర్తి వనజ స్పందిస్తూ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి విచారణ చేసి ఎటువంటి అవినీతి జరగలేదని నివేదిక అందించారని, ఇప్పటికే అనేక సార్లు విచారణ చేశార ని, కానీ ఏ ఒక్క విచారణలో కూడా అవినీతి జరగ లేదని తేలిందన్నారు. కానీ పదే పదే విచారణకు ఆదే శిస్తూ ఒక దళిత సర్పంచ్‌ను మానసిక క్షోభకు గురిచే స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీని అవినీతి రహితంగా చేయటానికి కృషి చేస్తున్నామ న్నారు. పంచాయతీపై రాజకీయ కోణంలో ఇబ్బం దులు చేయటానికి ప్రయత్నిస్తే న్యాయపోరాటం చేస్తానని, అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు.

చెరువుల అభివృద్ధికి కృషి

టంగుటూరు: మండలంలోని తూర్పు నాయుడుపా లెంలోని చెరువును మంత్రి డోలా బాల వీరాంజనే యస్వామి, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌లు పరిశీ లించారు. ఈ సందర్భంగా జమ్ములపాలెంలోని చెరువును పరిశీలించి చెరువుకు సంబంధించి వాకిం గ్ ట్రాక్, చెరువుపూడికతీత, ప్లాంటేషన్ పనులు చేయాలన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట స్వామి, ఏపీఓ సుభాషిణి పాల్గొన్నారు.

27న జాబ్‌మేళా

కందుకూరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెం ట్ కార్పొరేషన్, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 27వ తేదీ కందుకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహిం చనున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ కె.మస్తాయ్య మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుం చి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్‌మేళా జరు గుతుందన్నారు. ఇండోసోలార్ ప్రైవేట్ లిమిటెడ్, అమరరాజా బ్యాటరీస్, పనాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొం టాయని చెప్పారు. ఆధార్‌కార్డు జెరాక్స్, బయోడే టాతో రావాలని, వివరాలకు 9848050543, 6301543185 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఆధార్ లేని వారిని గుర్తించండి

- సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ


చాగల్లు ఎస్టీ కాలనీలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శ్రీపూజ

ఉలవపాడు: గిరిజన కాలనీలలో ఆధార్‌కార్డులు లేనివారిని గుర్తించాలని కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమణిశ్రీపూజ మండల అధికారులను ఆదేశిం చారు. మంగళవారం మండల పరిధిలోని వీరేపల్లి, చాగల్లు గ్రామాల్లో ఎస్టీకాలనీలను ఆమె పరిశీలిం చారు. గిరిజనులు అధికంగా బయట ప్రాంతాల్లో పనులకు వెళ్లడం, అవగాహన లేకపోవడం వలన చాలా మందికి అధార్ కార్డులు లేవని తెలియడం తో ఆమె ఆ కాలనీలను పరిశీలించారు. ఆధార్ లేని వారిని గుర్తించాలని తహసీల్దార్ లావణ్య, ఎం పీడీఓ విజయలకు తెలిపారు. లేనివారి వివరాలు తీసుకుంటే వారి కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వ హించి వారికి కార్డులు అందేలా చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు రావాలంటే కచ్చితంగా ఆధార్ కార్డు అవసరమని, కార్డులేని కారణంగా గిరిజ నులు చాలా నష్టపోతున్నారని, అందువలన ఐటీడీఏ సహకారంతో అందరికీ ఆధార్ కార్డులు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు. సాయంత్రం వరకూ నిరసన వ్యక్తం చేసిన బాధితులు.. శుక్ర వారంలోగా సమస్య పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో విరమించారు.

ఎడతెరిపి లేకుండా ముసురు వాన

టంగుటూరు: మండలంలో మంగళవారం ఎడితె రిపి లేకుండా మురుసు వాన కురిసింది. దీంతో గ్రామాల్లోని రహదారులు జలమయమయ్యాయి. ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వర్షానికి పొగాకు తోటల్లో వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకో వాలని ఏఓ స్వర్ణలత సూచించారు.


వైఎస్సార్ పోరుబాట వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దద్దాల, ఇతర నేతలు

వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కనిగిరిరూరల్(హనుమంతునిపాడు): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపిందని, దీన్ని నిరసిస్తూ ఈ నెల 27న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పోరు బాటను విజయవంతం చేయాలని పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. మరో పక్క ప్రజలపై మోయలేని భారాలు మోపుతుంద న్నారు. ఆరు నెలల్లోనే రూ.15 వేల కోట్ల భారం వేస్తే రానున్న రోజుల్లో ఇంకెంత భారం వేస్తారో నన్నారు. 27న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందించా లన్నారు. నిరసన కార్యక్రమానికి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయా లన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అహ్మద్ గఫార్, ఎంపీపీ దంతు లూరి ప్రకాశరావు, కన్వీనర్లు యక్కంటి శ్రీనివా సులరెడ్డి, బొర్రారెడ్డి, ఎస్.మోహన్‌రెడ్డి, గాం డ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సానికొమ్ము రంగనా యకులరెడ్డి, కె.రత్నం, ఓకేరెడ్డి, జయరామిరెడ్డి, పల్నాటి భాస్కరరెడ్డి, డిస్ జిలానీ, గోవర్ధన్‌రెడ్డి, రసూల్, ఎంపీటీసీలు కొండారెడ్డి, సర్పంచ్ రాజ శేఖర్‌రెడ్డి, స్వర్ణ ఏడుకొండలు పాల్గొన్నారు.

27న వైఎస్సార్ సీపీ ధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

కందుకూరు: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ధర్నాకు సంబంధిం చిన వాల్‌పోస్టర్లను మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై రూ.15,485 కోట్ల భారం మోపిందన్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, పైగా విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు.. ప్రస్తుతం ప్రజలపై మోయలేని భారాలు మోపు తున్నారని విమర్శించారు. అందుకు నిరసనగా వైఎ స్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదే శాల మేరకు ఈ నెల 27వ తేదీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వివరించారు. ధర్నా అనంతరం విప్పగుంట రోడ్డులోని విద్యు త్‌శాఖ ఈఈ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తా మన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న, దగ్గుమాటి కోటయ్య, షేక్ రహీం, సుల్తాన్‌బాషా, మెడబలిమి మాలకొండయ్య, షేక్ బాషా, ముప్పవ రపు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి


మాట్లాడుతున్న తహశీల్దార్ జ్వాలా నరసింహారావు


సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ మంజునాథరెడ్డి

సీఎస్‌పురం(పామూరు): రెవెన్యూ సదస్సుల్లో భూ సంబంధిత సమస్యలు ఉంటే పరిష్కరించుకో వాలని తహసీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. మండలంలోని బోయమడుగుల, తుంగోడు, దేవకి మద్రి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. సదస్సుకు మొత్తం 7 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామ న్నారు. సర్పంచ్ బొట్లా చిరంజీవి, ఎంపీటీసీ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఎస్.చినమాలకొం డయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపూడి: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జ్వాలా నరసింహా రావు అన్నారు. మండలంలోని సన్నమూరు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరి ష్కరిస్తామన్నారు. ఎలాంటి భూసమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలన్నారు. రెవిన్యూ సిబ్బం ది, రైతులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

- మండల వ్యవసాయాధికారి రాము


రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

కందుకూరు రూరల్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని మండల వ్యవసాయాధికారి వి.రాము సూచించారు. మండలంలోని మోపాడు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రైతులు వరి, మినుము, పొగాకు, మిరప, ఇతర పంటలలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీసుకుని బయటకు పంపాలన్నారు. వరిలో పైపాటుగా వేసే ఎరువు లను వర్షాలు తగ్గిన తర్వాత అవసరాన్ని బట్టి వేసు కోవాలన్నారు. యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదన్నారు. పొగాకు బదులు ప్రత్యా మ్నాయ పంటలు వేసుకోవాలన్నారు. ఓగూరు, కొండముడుసుపాలెం గ్రామాలకు కూడా యూరియా వస్తున్నట్లు తెలిపారు. మాచవరం పశు వైద్యాధికారి వై.చెన్నకేశవులు, మార్కెటింగ్ సూపర్ వైజర్ షేక్ ఖాసీం, మోపాడు గ్రామ వ్యవసాయ సహాయకుడు ఇ.రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి


ఒబ్బిరెడ్డిపల్లెలో రైతులకు సూచనలిస్తున్న ఏఓ

సీఎస్‌పురం(పామూరు): మినుముల్లో తెల్లదో మపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఓ బి.సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని ఒబ్బిరెడ్డిపల్లె, అంబవరం గ్రామాల్లో మంగళ వారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా మినుము, వరి, కంది పంటలను ఏఓ సంపత్‌కుమార్ రైతులతో కలిసి పరిశీలిం చారు. ఏఓ మాట్లాడుతూ రైతులు మినుము పం టలో తెల్లదోమను గమనిస్తే ఎకరాకు 20 వంతున పసుపు రంగు జిగురు అట్టలు పొలంలో ఒక అడుగు ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామసభలో ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన పథకంపై వివరించారు. వైఎస్సార్ సీపీ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మిటికాల గుర వయ్య, ఏఈఓ పి.శ్రీనివాసులు, సర్పంచ్‌లు అం బవరం కె.కొండయ్య, రైతుసేవాకేంద్రం అధికా రులు పీవీ అనూష, వి.చిరంజీవి, రైతులు పాల్గొ న్నారు.

పామూరు: వర్షాలు కురుస్తున్న దృష్ట్యా కంది, మినుము, పెసర పంటలు సాగుచేసిన రైతులు పొలాల్లో నీటి నిల్వలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఏఓ కంచం రాధ పేర్కొన్నారు. మండ లంలోని దూబగుంట్ల రైతుసేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

పీసీపల్లి: రైతులంతా తెగుళ్లపై అప్రమత్తంగా ఉం డాలని వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. రైతులంతా తప్పనిసరిగా బీమా చేయించుకోవాలన్నారు. గ్రామ సహాయక అధి కారి మనోహర్, పుల్లయ్య, రైతులు పాల్గొ న్నారు.

కొండపి: మండలంలోని కొండపి, అనకర్లపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఏఈఓ తేజస్విని, కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటనారాయణ, భరత్, శ్రీనివాసరావు, ఎంపిఏఓ సుజాత, రైతులు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని పూరేటిపల్లి, పరకొండ పాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోం ది కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ పాల్గొని రైతు లకు పలు సలహాలు, సూచనలు చేశారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

కందుకూరు:మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరు గైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది సమ న్వయంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డుల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఆదేశించారు. నూతనం గా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ కె.అనూష, పాల్గొన్నారు.

పాజర్ల మాజీ సర్పంచ్ మృతి

గుడ్లూరు: మండలంలోని పాజర్ల మాజీ సర్పంచ్ ఉమ్మడిపోలు కోటేశ్వరరావు అనారోగ్యంతో వైద్య శాలలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెం దారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహిం చారు. 2001–2006 వరకు పాజర్ల గ్రామ సర్పం చ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.